క్లుప్తంగా

ఉమ్మడి పౌరస్మృతికి మద్ధతివ్వండి



ఆర్మూర్: ఉమ్మడి పౌరస్మృతికి రాజకీయ, కులాల, మతాలకతీతంగా మద్దతు ఇవ్వాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు జెస్సు అనిల్ అన్నారు. వ్యతిరేకించేవారు ఎంపీ అర్వింద్ చెప్పినట్లుగా దేశం విడిచి వెళ్లిపోవాలన్నారు. పెర్కిట్‌లోని ఎంపీ నివాసంలో గురువారం బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించి, మాట్లాడారు. సెక్యులర్‌వాదులు ఉమ్మడి పౌర స్మృతిపై ఎందుకు గగ్గోలు పెడుతున్నారని అర్థంకావడం లేదన్నారు. నాయకులు పాన్ శీను, మీసాల రాజేశ్వర్, పల్లె శ్రీనివాస్, భవాని, నవీన్,పులి యుగేంధర్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



ఆర్మూర్: మండలంలోని మిర్దాపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను గురువారం అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న పనుల గురించి ఉపసర్పంచ్ మధువర్మ వివరించారు. డీపీవో జయసుధ, ఎంపీడీవో శ్రీనివాస్‌లు ఉన్నారు.

నడ్కుడలో ఇంటింటి సర్వే



డొంకేశ్వర్(ఆర్మూర్): మిషన్ ఇంద్రధనస్సులో భాగంగా గురువారం మండలంలోని జీజీ నడ్కుడలో వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా పిల్లలకు టీకాలు వేయించారో లేదో తెలుసుకున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

రోడ్డును బాగుచేయించండి



రుద్రూర్: అధ్వానంగా మారిన కోటగిరి –కొత్తపల్లి రహదారిని బాగుచేయించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపారు. గుంతల రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలన్నారు. నాయకులు గంగాధర్ దేశాయ్, మధుసూధన్‌రెడ్డి, అయూబ్, భూమయ్య, రోహిత్, రాజు, బలరాం, అభిషేక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

రెంజల్: మండలకేంద్రం శివారులోని బందల్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 23వ రోజు కొనసాగాయి. కుమ్మరి సంఘం అధ్వర్యంలో రైతులు దీక్షలు కొనసాగించారు. సంఘ పెద్దలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

వర్ని: మోస్రా మండలంలోని తిమ్మాపూర్ డీవైఎఫ్ఐ నూతన కమిటీని గురువారం సీపీఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శోభన్, కార్యదర్శిగా శ్రీకాంత్, ముగ్గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మించాలి



వర్ని: మోస్రా, చందూర్ మండల కేంద్రాల్లో ప్రయాణికుల కోసం బస్టాండ్ నిర్మించాలని ఎంపీపీ పిట్ల ఉమాకు సీపీఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, పార్టీ నాయకుడు శోభన్ వినతిపత్రం అందజేశారు. బస్టాండ్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి) గ్రామంలో ప్రజలకు గురువారం సైబర్ నేరాలపై ఏఎస్సై శంకర్ అవగాహన కల్పించారు. సమాజంలో నేరాలను అదుపు చేయుటకు పోలీసులతో ప్రజలు సహకరించాలన్నారు. వైస్ ఎంపీపీ శ్రీకాంత్, ఉపసర్పంచ్ కిషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపిలేని వాన



జలకళ సంతరించుకున్న రుద్రూర్ చెరువు



రుద్రూర్‌లో రహదారి పైనుంచి ప్రవహిస్తున్న రుద్రూర్ చెరువు నీరు

బోధన్‌టౌన్/రుద్రూర్/నవీపేట: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నాయి. దీంతో గురువారం పలు మండలాల్లోని చెరువులు నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వివిధ పట్టణాలు, గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన పాత ఇళ్లు దెబ్బతిన్నాయి. పలు చోట్ల కూలిన ఇళ్లను స్థానిక అధికారులు పరిశీలించారు. బాధితులకు పునరావాసం కల్పిస్తామని వారు పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు వీధుల్లో, రోడ్లపై వర్షపు నీరు నిలిచిఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

అలాగే పలు ప్రాంతాల్లో పంట పోలాలు నీట మునిగాయి. పోతంగల్ మండలం కొల్లూర్–దొమలెడ్గి మధ్యలో ఉన్న వాగు పక్క నుంచి వేసిన తాత్కాలిక రోడ్డు వర్షానికి కొట్టుకుపోయింది. అలాగే సోంపూర్ గ్రామ సమీపంలో వాగుపై ఉన్న వంతెన సమీపంలో రోడ్డు కోతకు గురవుతోంది. దీంతో వంతెనను అధికారులు పరిశీలించారు. భారీ వాహనాలు వంతెన పైనుంచి వెళ్లనీయవద్దని సిబ్బందికి సూచించారు. నవీపేట మండలంలోని జన్నెపల్లి, నిజాంపూర్, నాళేశ్వర్ గ్రామాల పరిధిలోని మాటు కాలువకు పడిన మూడు గండ్లను ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు.

బోధన్‌లో కంట్రోల్ రూం నంబర్లు

జోన్	వార్డులు	సంప్రదించాల్సిన నంబర్
1వ జోన్	2,3,4,20, 21, 22, 23	99494 49107
2వ జోన్	5,6,7,8	95535 84524
3వ జోన్	3, 9,10,11,12,25	63035 37590
4వ జోన్	13,14,26,27	95501 13220
5వ జోన్	15,16,17,30	99123 83448
6వ జోన్	18,31,32,33	93467 97676
7వ జోన్	28,29,37,38	83400 46866,
8వ జోన్	1,19,24,34,35,36	70958 70358



సోంపూర్ వాగు వద్ద కోతకు గురవుతున్న రోడ్డు





రుద్రూర్‌లోని రాజేశ్వరాలయంలో చేరిన వర్షపునీరు.. బోధన్‌లో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

అప్రమత్తంగా ఉండాలి..

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ ఒక ప్రకటనలో కోరారు. బల్దియా కార్యాలయంలో హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రమేష్–85002 15633, రవి–98669 14258లకు ఫోన్ చేయాలని సూచించారు.

బోధన్‌లో శిథిలావస్థ ఇళ్ల కూల్చివేతకు..

ఆంజనేయులు, టీపీవో–98481 69830, శ్రీనివాస్‌రావు, ఏపీవో– 96526 52918, అజ్మత్, ఓఎస్–63047 62421 సంప్రదించాలన్నారు.

పారిశుధ్య సేవల కోసం...

శంకర్–96768 46754, దేవందర్– 96406 27204

కరెంట్, నీటి సరఫరా కోసం..

శివకృష్ణ, టీవో–96424 15409, మక్కయ్య–99089 32817, జ్ఞానేశ్వర్, ఎలక్ట్రీషియన్–80194 03471.



వినాయక్ నగర్‌లో బురదమయంగా మారిన రోడ్డు

మాటు కాలువ 'గండి' పూడ్చేరా?

- నీట మునుగుతున్న పంటలు
- ఆందోళన చెందుతున్న రైతులు



నిజాంపూర్ శివారులో పడిన గండి

నవీపేట: విస్తారంగా వర్షాలు కురిస్తే మండలంలోని జన్నెపల్లి, నాళేశ్వర్ మాటు కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కాలువకు ఇరువైపులా వరినాట్లు పూర్తి చేసుకున్న రైతులు ఎప్పుడెక్కడ గండి పడుతుందోనని భయపడుతున్నారు. మండలంలో జన్నెపల్లివాగు, పెద్ద చెరువు నుంచి ప్రవహించే నీటితో ఏర్పడిన కాలువను మాటు కాలువ అని పిలుస్తారు. ఈ కాలువ 10 కిలో మీటర్ల మేర పారుతోంది. జన్నెపల్లి, సిరన్‌పల్లి, నిజాంపూర్, శాఖాపూర్, లింగాపూర్, తుంగిని, నాళేశ్వర్ గ్రామాల పరిధిలోని దాదాపు రెండువేల ఎకరాలు మాటు కాలువల పరిధిలో సాగవుతాయి.

ఏటా గండ్లు పడుతున్నాయి..

జన్నెపల్లి, నాళేశ్వర్ మాటు కాలువకు ఇరువైపుల సీసీ లేకపోవడంతో పాటు రెండు దశాబ్దాలుగా మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో భారీ వర్షాలు కురిస్తే ఎగువ ప్రాంతం నుంచి వరద వచ్చి కాలువకు గండ్లు పడుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు స్వచ్ఛందంగా గండిని పూడ్చుకుంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు జన్నెపల్లి, నిజాంపూర్, నాళేశ్వర్ ప్రాంతాల్లో మూడు చోట్ల కాలువకు గండి పడింది. ఫలితంగా 60 ఎకరాలు నీట మునిగాయి.

మంజూరు కాని నిధులు

మాటు కాలువను ఆధునికీకిరంచాలనే లక్ష్యంతో గతేడాది రూ.20 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. ఇరువైపుల సీసీ నిర్మాణం, కల్వర్టుల ఏర్పాటు, షట్టర్ల బిగింపు తదితర నిర్మాణాలకు ప్రతిపాదనలు చేశారు. ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులతో ఈ విషయమై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కానీ నిధులు మంజూరు కాలేదు.

సొంతంగా గండ్లను పూడుస్తున్నాం

ప్రతి సారి వర్షాకాలంలో మాటు కాలువకు గండ్లు పడుతున్నాయి. ఏడాది కిందట నాసిరకంగా కల్వర్టులు నిర్మించడంతో అవి పనికిరాకుండా పోయాయి. ప్రతి సారి సొంత డబ్బులతోనే గండ్లు పూడుస్తున్నాం. శాశ్వత పరిష్కారం చూపిస్తే బాగుంటుంది. – కోరె గంగాధర్, రైతు, లింగాపూర్

ప్రతిపాదనలు పంపించాం

మాటు కాలువ మరమ్మతులకు గతేడాది రూ.20 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. కానీ నిధులు మంజూరు కాలేదు. పరిస్థితి తీవ్రంగా ఉందని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం.

– శ్రీధర్, ఇరిగేషన్ ఏఈ, నవీపేట

తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించాలి



డొంకేశ్వర్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్ కుమార్

డొంకేశ్వర్(ఆర్మూర్): తప్పుల్లేకుండా ఓటరు జాబితాను రూపొందిచాలని ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్ అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం బీఎల్వోలకు, సూపర్‌వైజర్లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో హాజరై ఓటరు నమోదు, చేర్పులు, మార్పులపై పలు సూచనలు చేశారు.తహశీల్దార్ రవీందర్, ఆర్ఐ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్: నందిపేట్ రైతువేదికలో గురువారం బూత్‌స్థాయి అధికారులు, సూపర్ వైజర్లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ అనిల్ కుమార్, నాయబ్ తహసీల్దార్ వసంతరావు అధికారులు పాల్గొన్నారు...

ఈవీఎంలపై అవగాహన...

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో వినోద్‌కుమార్ సమక్షంలో ఈవీఎంపై తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆర్డీవో వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలో ఓటు హక్కును ఏవిధంగా వేయాలో ప్రజలకు వివరించారు.

23లోపు డిపో పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

భీమ్‌గల్: జులై 23 కంటే ముందే మంత్రి ప్రశాంత్ రెడ్డి భీమ్‌గల్ బస్‌డిపో పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని, లేదంటే 24న బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా చేస్తామని బీజేపీ జిల్లా కన్వీనర్ మల్కన్నగారి మోహన్ హెచ్చరించారు. భీమ్‌గల్‌లో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ఇన్నేళ్లలో గుర్తుకు రాని బస్‌డిపో, మేము ధర్నా చేస్తామని పోస్టర్ రిలీజ్ చేయగానే గుర్తుకు వచ్చిందా అంటూ మంత్రిని ప్రశ్నించారు. మండల అధ్యక్షుడు మహిపాల్, అసెంబ్లీ కన్వీనర్ మదు, యోగేశ్వర్ నర్సయ్య, హకీమ్ పాల్గొన్నారు.

అవినీతి, భూకబ్జాలపై స్పీకర్ చర్చకు సిద్ధమా!



వర్ని: భూకబ్జాలపై, అవినీతిపై స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని రాష్ట ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు సవాల్ విసిరారు. వర్నిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీనివాస్ రెడ్డి తన కుమారులతో అనుచర వర్గంతో ఇసుక, మొరం, కంకర, డబుల్ బెడ్రూంలలో కమీషన్లు, భూకబ్జాలకు పాల్పడుతూ తమపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎక్కడైనా అవినీతి, భూకబ్జాలకు పాల్పడితే తాము బహిరంగ చర్చకు సిద్ధమని, మీరు సిద్ధంగా ఉన్నారా అని సవాలు విసిరారు. నాయకులు సురేష్ బాబా, రాంబాబు, గంగా ప్రసాద్, గంగప్ప, మొహినుద్దీన్, కృష్ణ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ అధికారులపై సర్పంచుల ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ పిట్లా ఉమ

వర్ని: రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకాన్ని అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని మోస్రా మండల సభలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోస్రాలో గురువారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పిట్ల ఉమ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ మమత, గోవర్ సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వల్ల ప్రజలకు తాగు నీరు సరిగా అందడం లేదన్నారు. లీకేజీలకు మరమ్మతులు చేయకపోవడంతో కలుషిత నీరు వస్తోందని అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. అలాగే పలువురు సభ్యులు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్ సాయిలు, వైస్ ఎంపీపీ కత్తి శంకర్, ఎంపీవో రఫీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం





ఆర్మూర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు.. జానకంపేట గ్రామంలో..

ఆర్మూర్‌టౌన్/ఎడపల్లి/నవీపేట: బీజేపీ రాష్ట అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో పార్టీ శ్రేణులు గురువారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. .బీజేపీ రాష్ట అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి హోదాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించడానికి వెళ్తున్న సమయంలో పోలీసుల చేత రాష్ట్ర ప్రభుత్వం అకారణంగా అరెస్టు చేయించిందని, ఇందుకు తగిన మూల్యం ప్రభుత్వం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి, బోధన్ నియోజకవర్గ నాయకుడు వడ్డీ మోహన్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

వేల్పూర్: వేల్పూర్‌లో చెక్‌డ్యాంలు నిండడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సీఎం కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు రేగుల్లరాములు, పిట్లసత్యం తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి



మాక్లూర్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. దాస్‌నగర్ శివారులోని విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రిన్సిపాల్ గణేష్, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల నిధులపై ఆడిట్

మాక్లూర్: పాఠశాలలకు మంజూరైన నిధుల లావాదేవీలపై గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో విద్యాశాఖ ఆడిటర్లు శ్రీనివాస్, బాస్కరచారిలు ఆడిట్ నిర్వహించారు. హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక గర్జనను విజయవంతం చేయాలి

బోధన్‌రూరల్(బోధన్) : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆగస్టు 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్మిక గర్జనకు విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యయుడు మల్లేష్ అన్నారు. మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో గురువారం ఆయన బీడి కార్మికులతో మాట్లాడారు. కార్మికులంతా ఐక్యమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.

వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలిగా సుజాత సూర్యవంశి

బోధన్: మండలంలోని బెల్లాల్ గ్రామానికి చెందిన సుజాత సూర్యవంశి వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలిగా నియామకమయ్యారు. ఈమేరకు గురువారం సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నియామకపత్రాన్ని ఆమెకు పంపారు.

రెంజల్ ఎస్సైగా ఉదయ్‌కుమార్

రెంజల్(బోధన్): రెంజల్ ఎస్సైగా ఉదయ్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇచ్చోడ నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

వర్ని: మోస్రలో గురువారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు పంపిణీ చేశారు. సర్పంచులు భూమన్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రైతు పక్షపాతి

బాల్కొండ: సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అంటు చిట్టాపూర్, శ్రీరాంపూర్ గ్రామాల రైతులు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నినాదాలు చేశారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు.

ఎల్ఓసీ అందజేత



భీమ్‌గల్: పట్టణానికి చెందిన ఓ చిన్నారి కిడ్నీ సంబందిత వ్యాధితో బాధపడుతుంది. దీంతో గురు వారం మంత్రి ప్రశాంత్ రెడ్డి చికిత్స కోసం బాధిత కుటుంబానికి రూ.3 లక్షల ఎల్ఓసీని అందజేశారు.

ఆకతాయిని పట్టుకున్న షీటీం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో గురువారం షీటీం పోలీసులు ఓ ఆకతాయితీని ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఓ మహిళతో సదరు యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతో, అతడిని పట్టుకొని ఎస్‌హెచ్‌వో సురేష్‌బాబు ముందు హాజరుపర్చారు. దీంతో ఆ యువకుడిపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మహావీరుడు – (తెలుగు) – 11.50, 06.45, 10.10 మిషన్ ఇంపాజిబుల్ (ఇం) – 3.15
స్క్రీన్-2 –	సామజవరగమన(తెలుగు)–10.00 4.10 రంగబలి (తెలుగు) 1.15 నాయకుడు – 7.10 ; బేబి – 10.25
స్క్రీన్-3 –	బేబి – 11.15, 2.50, 6.25, 10.00
స్క్రీన్-4 –	మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) – 11.00, 2.30, 6.00 9.30

మట్టి బురుజును కాపాడండి

బోధన్‌రూరల్(బోధన్): సాలూర మండలంలోని హున్సా గ్రామంలో గల పురాతన మట్టి బురుజు చుట్టూ ఉన్న మట్టి భారీ వర్షాలకు రాలిపోతుంది. దీంతో గురువారం అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని, బురుజును కాపాడాలని ఎంపీపీ బుద్దె సావిత్రి పేర్కొన్నారు. ఈ విషయంపై గురువారం వాట్సాప్‌లో కలెక్టర్, బోధన్ ఆర్డీవోల దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో సాలూర తహసీల్దార్ మమత గ్రామంలో పర్యటించి బురుజును పరిశీలించారు.

బోధన్ ఆర్టీసీ డీఎం బాధ్యతల స్వీకరణ

బోధన్: నిజామాబాద్ 2 డిపోలో పనిచేసిన మెకానికల్ ఇంజనీర్ శ్రీనివాస్ పదోన్నతిపై బోధన్ డీఎంగా బదిలీపై వచ్చారు. దీంతో గురువారం ఆయన డిపోలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి డీఎం టీఎస్ స్వామి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. సిబ్బంది పాత డీఎంకు వీడ్కోలు కార్యక్రమం, కొత్త డీఎంకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

బోధన్: దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని బోధన్ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన మైనారిటీ సామాజిక వర్గాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 15శాతం పైగా జనాభా ఉన్న ముస్లింలకు ఈమేరకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని కోరారు. హోంమంత్రి అలీ, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



నవీపేటలో ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్మికులు

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/ఎడపల్లి/నవీపేట/వర్ని/భీమ్‌గల్/కమ్మర్‌పల్లి: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 15వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సమ్మెలో భాగంగా పలుచోట్ల కార్మికులు వినూత్న రీతుల్లో నిరసన తెలిపారు. రుద్రూర్, నవీపేట్ సహా పలు మండలాల్లో కార్మికులు ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు